# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శనివారం మార్చి 2 2024 పేజీలు : 8








రోడ్డుకు ఇరువైపులా పుట్టగొడుగుల్లా వెలసిన దుకాణాలు

# కబ్జా కోరల్లో... ఫుట్‌పాత్‌లు!

- రోడ్డు పైనే వ్యాపారాలు... ◆ రహదారి విస్తరణలో జాప్యం!
- గూడూరు పట్టణంలోవిచ్చలవిడిగా ఆక్రమణలు
- అసలే అంతంత మాత్రాన ఉండే రోడ్లు..
- కళ్లు మూసుకున్న అధికారులు ◆ నివారణ చర్యల్లో అధికారులు విఫలం
- కొనసాగుతున్న ఫుట్‌పాత్ కబ్జాలు ◆ అధికారుల నిర్లక్ష్యంతో ఫుట్‌పాత్‌లు కబ్జాలు
- రాకపోకలకు వీలులేకుండా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

2

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

# ప్రత్యేక హోదా సాధించి తీరుతా..
# తిరుపతి సభలో షర్మిల

- ప్రత్యేక హెూదాపైనే తొలి సంతకం..!
- తిరుపతిలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు..
  ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా
- మోదీ, జగన్ కలిసే మోసం చేశారు
- తిరుపతిలో ప్రత్యేకహెూదా డిక్లరేషన్
- మోదీ, జగన్ కలిసే మోసం చేశారు
- ఏపికి ప్రత్యేక హెూదా ఇస్తాం.. సచిన్ పైలట్
- త్వరలోనే కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
- వైఎస్ కూతురిగా సాధించి చూపిస్తా
- తిరుపతి సభలో వైఎస్ షర్మిల

5



# గూడూరులో దూసుకెళ్తున్న సైకిల్!

- ప్రచారంలో ముందున్న మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి
- తెలుగుదేశానికి తోడైన జనసైన్యం, ప్రజలు నాయకులు
- వైసిపి కి చెక్ పెట్టేలా వ్యూహాలు ▸▸ ప్రజాసమస్యలపైనా స్పెషల్ ఫోకస్
- ప్రభుత్వ వ్యతిరేకతనూ ఎండగడుతూ దూసుకెళ్తున్న వైనం...
- మేనిఫెస్టోపై ఇంటింటికీ వెళ్ళి అవగాహన
- భారీ మెజార్టీ దిశగా టీడీపీ అంచనాలు

## సైకిల్ జోరుకు ఫ్యాను ముక్కలే.!

- గూడూరు వైకాపాకు ఎదురు దెబ్బలు ▸▸ భారీగా సైకిల్ ఎక్కుతున్న నేతలు.
- గూడూరులో వైసిపి కి భారీ షాక్ ▸▸ టీడీపీలో చేరిన వైసిపి నాయకులు,
- 60 మంది వైసిపి చెందిన యువత తేదేపా లో చేరిక
- -సునీల్ కుమార్ సమక్షంలో భారీగా చేరికలు.. !!!
- టీడీపీ గెలుపే లక్ష్యమని వెల్లడి...!!
- సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైనం

2



ప్రజాప్రశ్న శనివారం 2 ఫిబ్రవరి 2024

# గూడూరులో దూసుకెళ్తున్న సైకిల్







**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరులో సైకిల్ ప్రచారంలో దూసుకెళ్తుంది. (తెలుగుదేశం పార్టీ) బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మెరుపు వేగంగా దూసుకెళ్తుంది. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీమణి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మెరుపు వేగంగా దూసుకెళు న్నారు.గూడూరు నియోజకవర్గ ప్రజలను మొసగించేందుకు వచ్చే వైసిపి ని ప్రజలు తరిమి కొడతారని తెలుగు దేశం పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి, డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు పట్టణం 15వార్డు తూర్పు వీధి ప్రాంతం నందు స్థానిక నాయకులు దువ్వూరు రవీంద్ర రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను ఆమె అందజేశారు. పాశిం సంధ్యారాణి కి ప్రజలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో బ్రహ్మరథం పట్టారు. మహిళలు ఘన స్వాగతం పలుకుతూ మంగళహారతులతో గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.ఆనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఈ వార్డు నందు ఇద్దరికీ చంద్రన్న భీమా కింద 2.30 లక్షలు అందించాము.25 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేయడం జరిగింది అని చెప్పారు.88 మందికి గాంధీనగర్ నందు టిడ్కో ఇళ్లను మంజూరు చేసాము.ఈ ప్రభుత్వం హయాంలో ఒక్క అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదు అని ఆమె తెలిపారు. .రాబోయే ఎలెక్షన్ తెలుగుదేశం పార్టీ ని అధిక మెజారిటీతో గెలిపించుకుని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిలి ప్రవీణ్,తూపిలి సురేంద్ర,కుమ్మురు సుమన్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,అరికట్ల మస్తాన్ నాయుడు,నిమ్మకాయల నరసింహులు,శంకర్ రెడ్డి,జహంగీర్,ముత్తుజా,జిలాని బాషా,అలిహేస్సేన్,మహిళలు గుండాల లీలావతి , మట్టం శ్రావని,గుండాల భారతి, యువత టిఎన్ఎస్ఎఫ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకిల్ జోరుకు ఫ్యాను ముక్కలే..!

సైకిల్ జోరుకు ఫ్యాను ముక్కలే అని తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు తెదేపాలోకి వలసలు కొనసాగుతున్నాయి. అధికార పార్టీ వైకాపా నుంచి.నేతలు, యువత కార్యకర్తలు భారీగా సైకిల్ ఎక్కుతున్నారు.రానున్న ఎన్నికల ముంగిట అధికార పార్టీ వైసీపీకి రాజకీయంగా భారీ దెబ్బ మీద దెబ్బఎదురుదెబ్బ తగులుతుంది . ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, యువత , కార్యకర్తలు,గూడూరు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకొన్నారు. గూడూరులో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యమని వెల్లడిస్తున్నారు. శుక్రవారం గూడూరు పట్టణం : గాంధీనగర్ ప్రాంతంకి చెందిన వైసిపి యువతను,నాయకులు రావురు సురేంద్ర, దానం శ్యామ్ బాబు ఆధ్వర్యంలో 60 మంది యువతను పార్టీ కార్యాలయం నందు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు . గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్. స్వాగతం పలుకుతూ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతకు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అది గ్రహించి పార్టీలోకి రావడం చాలా సంతోషకరమన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు మొదటి ప్రాధాన్యతఇస్తారని ఆయన తెలిపారు.అధికారం చేపట్టి అందరిని మోసం చేసింది ఈ ప్రభుత్వంయువతకు ఉద్యోగ క్యాలండర్ విడుదల చేస్తామని మోసపు మాటలు చెప్పింది.యువత ఉద్యోగాలు లేక రోడ్ల పై తిరుగుతున్నారు.కావున యువతకు మంచి భవిషత్తు కావాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ఈ రోజు మీరంతా చేరడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.స్థానిక గాంధీనగర్ నాయకులు ఏసుపాక పెంచలయ్య, వాటంబేటీ శివకుమార్,బట్టేపాటి కృష్ణయ్య, శ్రీపాదం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్.ప్రదీప్, ఎం.వంశీ, హరి, శ్రీనంద, వెంకీ, లోకేష్, శ్రీనివాసులు, హర్ష, యస్వంత్, వినయ్, శ్రీను, రాజేష్, ప్రణయ్, నవీన్, ఈశ్వర్, అఖిల్ తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,మస్తాన్ నాయుడు,టి ఇశ్రాయేలు కుమార్, ఎండీ అబ్దుల్ రహీమ్,కోటేశ్వరరావు, శివకుమార్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న
శనివారం 2 ఫిబ్రవరి 2024

# పండుగ వాతావరణంలో గడపగడప కార్యక్రమం



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో

## పండుగల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే కి కి ఘన స్వాగతం పలికిన మండల యువత.

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం, ఎండి పుత్తూరు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కి బ్రహ్మరథం పట్టిన ప్రజలు.రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని మహిళలు హామీ ఇచ్చారు. .ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి మండల ఇన్చార్జ్ గున్నేరి కిషోర్





రెడ్డి,సర్పంచ్ మోహన ప్రియ, వైస్ సర్పంచ్ గౌరీ, ఎంపీటీసీ పద్మమ్మ, కన్వీనర్ రామయ్య ఆచారి,మునిరత్నం రెడ్డి, మునికృష్ణారెడ్డి, బాలాజీ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,సుబ్రమణ్యం ఆచారి,ఢిల్లీ,పురుషోత్తం రెడ్డి, మురగయ్య,హేమాద్రి, ఆనందయ్య, సుగుణమ్మ, పోలయ్య, సురేంద్ర, సోమశేఖర్ రెడ్డి,మురగా రెడ్డి తదితరులు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కునాటి రమణయ్య యాదవ్,బతిశెట్టి, వైస్ ఎంపీపీ శ్రీను, జనార్ద న్ రెడ్డి, జనార్ధన్ యాదవ్, నాగార్జున రెడ్డి ,మునిరత్నం రెడ్డి, రమేష్,శేఖర్ రెడ్డి, శేఖర్ రాజు,కుమార్ రెడ్డి, అంబేద్కర్ కృష్ణ,రాజశేఖర్ రెడ్డి,మస్తాన్, ఈశ్వర్,గోపి రాయల్, శివయ్య సర్పంచ్, కిరణ్, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, దాము రెడ్డి, శివ, లోకనాథరెడ్డి, చంద్రశేఖర్ పరమాలపల్లి,, రాజే శ్వరమ్మ, సురేఖ, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, రాంబత్తయ్య, మళ్ళీ, సుబ్రహ్మణ్యం, రవి యాదవ్, జయముని, చలమరాజు, తోకల రవిచంద్ర, పురుషోత్తం రెడ్డి, కరిముల్లా,భాస్కర్ రెడ్డి,కేశవరెడ్డి, మై రామాయ,తోకల సుబ్రమణ్యం,సుధ,రాజ,సురేష్, ఈశ్వర ,తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట పోలీస్ స్టేషన్ వద్ద వైసీపీ నాయకులు రాస్తారోకో





**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గురువారం అర్ధరాత్రి సమయంలో సూళ్లూరుపేట వైసిపి నేత కళత్తూరు. శేఖర్ రెడ్డి మరి కొంతమంది ఆయన అనుచరులతో దళితుల పై దౌర్జన్యంగా దాడి చేసి కులం పేరుతో దూషించారని పెళ్ళకూరు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని పెళ్లకూరు మండలం వైసీపీ నాయకుడు కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు కామిరేడ్డి.సత్యనారాయణ రెడ్డి అధ్వర్యంలో వైసిపి నేతలు కార్యకర్తలు,దళితుల శుక్రవారం సాయంత్రం నాయుడుపేటలో ప్రధాన రహదారైనా పోలీసు స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. దీనితో గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయంది.డీఎస్పీ,సీఐ లు,ఎస్సై లు భారీగా చేరుకొని సత్యనా రాయణ రెడ్డి కి సర్ది చెప్పిన ఆయన మాత్రం నిందితులను అరెస్టు చేసే వరకు నిరసన కార్యక్రమం అగేదిలేదని కరాకండిగా చెప్పడంతో పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది.వైసిపి పార్టీ లో నేతల మధ్య వివాదం చివరకు రోడ్డు పైకి వచ్చి నిరసనలు, కేసుల వరకు వెళ్లడం పై కార్యకర్తలు అభిమానులు అందోళనలు చెందుతున్నారు.ఇప్పటికే టిడిపిలోకి భారీగా వలసలు జరుగుతున్న తరుణంలో ఇటువంటి వర్గపోరు కారణంగా అధికార పార్టీకి చెందిన నాయకుల మధ్య సఖ్యత లేక పార్టీ మరింత దెబ్బతినే అవకాశం లేకపోలేదు ఇలాంటి పరిణామాల వల్ల కార్యకర్తలు అభిమానులు మరిం త ఆందోళనకు గురై పక్క పార్టీకి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయన్నది వాస్తవం.



## కబ్జా కోరల్లో ఫుట్‌పాత్‌లు..

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : రాకపోకలకు వీలులేకుండా ఫుట్‌పాత్‌ల ఆక్రమించేస్తున్నారు. పాదచారుల భద్రతకోసం ఏర్పాటు చేసిన ఫుట్‌ఫాత్‌లు దర్జాగా ఆక్రమణలకు గురవుతున్నాయి. పాదచారుల భద్రతకోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు గూడూరు పట్టణంలోని హాస్పిటల్ వైపున ఆక్రమణలకు గురవుతున్నాయి. కూరగాయల నుంచి మొదలుకుని పూల దుకాణాలు, టిఫిన్ దుకాణాలు,బట్టల దుకాణాలు, చెప్పుల దుకాణాలు, కొబ్బరి బోండా దుకాణాలు, తదితర చిన్నచితకా వ్యాపారులు ఫుట్‌పాత్‌లపై తిష్ట వేశారు. ప్రభుత్వహాస్పిటల్ నుంచి ఆర్టీసీ పాత బస్టాండ్ వరకు ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను కూరగా యల నుంచి మొదలుకుని పూల దుకాణాలు, టిఫిన్ దుకాణాలు,బట్టల దుకాణాలు, చెప్పుల దుకాణాలు, కొబ్బరి బోండా దుకాణాలు, తదితర చిన్నచితకా వ్యాపారులుచెప్పులు, పం డ్లు, ఇతర వ్యాపారులు ఆక్రమించడంతో సాయంత్రం పూట పాదచారులు నడవడానికి కూడా స్థ లం లేకుండా పోతోంది. రెడిమెడ్ బట్టలు, బ్యాగులు, గాజులు, సెల్‌ఫోన్, బుక్‌స్టాల్స్ తదితర చిన్నచిన్న వ్యాపారాలు వెలిశాయి. గూడూరు పట్టణంలోరెండువైపులా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను చిరు వ్యాపారులు ఆక్రమిం చడంతో ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో పాదచారులకు నరకం కనిపిస్తోంది. ప్రధాన కూడళ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో వీధి వ్యాపారుల ఆక్రమణలు ఒక వైపు ఉంటే, మరో వైపు ఆయా షాపుల యజమానులు తమ వాహనాలకు పార్కింగ్ స్థలాలుగా ఫుట్‌పాత్‌లను వాడుకుంటున్నారు. బస్టాప్‌లకు వెళ్లాల్సిన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. షాపింగ్ సమయాల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు సైతం ఫుట్‌పాత్‌లపై నిలపడంతో పాదచారులు నడవడానికి కనీస స్థ లం లేక నానా అవస్థ లు పడుతున్నా రు. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రహదారులు నరకాన్ని చూపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు పాలకులు స్పందించి ఆక్రమణలను తొలగించి పాదాచార్లకు అనుగుణంగా ఫుట్ పాత్ లుఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బీజేపీతోనే సంక్షేమం సాధ్యం.!

### నాయుడుపేట ప్రజాపోరులో బిజెపి నేతలు

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారతీయ జనతా పార్టీ ప్రజాపోరులో భాగంగా నాయుడుపేట బస్టాండ్ లో బిజెపి నేతలు ప్రయాణికులకు కరపత్రాలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈసందర్భంగా వారు మలయకోటలో గ్రామస్తులకు కరపత్రాలు బుక్ లెట్స్ క్యాలెండర్లు ఇవ్వడం జరిగింది. ఉచిత రేషన్ బియ్యం బ్యాంకుల్లో జీరో అకౌంట్ పాస్ బుక్ ఇప్పిచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి ఉజ్వల ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ వీధిలో ఎల్ఈడి లైట్లు చిరు వ్యాపారస్తులకి ముద్ర స్కీం ద్వారా షూటి లేకుండా బ్యాంకుల్లో తక్కువ వడ్డీతో 50,000 వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విశ్వకర్మ యోజన క్రింద స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ కి బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు దీని ద్వారా యువతకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. ఇంకా అనేక రకమైన కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రంగినేని కృష్ణయ్య ప్రజా పోరు సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్ల కాయల విజయభాస్కర్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం ప్రజా పోరు కో కన్వీనర్ మురళి నాయుడుపేట మండలం ప్రధాన కార్యదర్శి పుట్టు సూరిబాబు సీనియర్ నాయకులు ఆరూరు సుధాకర్ పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న శనివారం 2 ఫిబ్రవరి 2024

# గూడూరు తేదేపా లో భారీ వలసలు



- గూడూరు లో తేదేపా విజయం తథ్యం
- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్
- వైసిపి తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి రాజీనామ
- త్వరలో టిడిపి లో చెరుతారని పాశం వెల్లడి...
- సర్పంచ్ లు కూడా రాజీనామ చేసి త్వరలో టిడిపి లో చేరిక..
- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కోట మండలం వైసిపి కి చెందిన పలువురు ముఖ్య నాయకులు చిల్లకూరు దశరద రామిరెడ్డి మరియు సర్పంచ్ వారి పదవులకు రాజీనామా చేశారు, వీరంతా త్వరలో టిడిపి లో చేరుతారని గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలియజేశారు. కోట మండలం నందు ముఖ్య నాయకులు చిల్లకూరు దసరద రామిరెడ్డి వైసిపి తిరుపతి పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామ చేశారు.అలాగే వంజీవాక ఎంపీటీసీ ఎంబెటి శశి , పుచ్చలపల్లి సర్పంచ్ దువ్వూరు గోవర్ధన్ రెడ్డి ,వంజివాక సర్పంచ్ పాముల ఆదెమ్మ ,తదితరులు వారి పదవులకు రాజీనామ చేశారు.రేపు వీరంతా మా నాయకులు చంద్రబాబు నాయుడు సమక్షంలో, పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ లో చేరుతారని ఆయన తెలిపారు.వీరి చేరికతో కోట మండలం నందు పార్టీ బాగా బలోపేతం అయిందని అన్నారు.వీరంతా త్వరలో పార్టీలో చేరుతున్న సందర్భంగా మండలంలోని మా నాయకులు అందరం కలసి వారికి స్వాగతం పలికామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,రాష్ట్ర రైతు కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి నాయకులు పాదర్తి కోటేశ్వర రెడ్డి,తూపిలి రాధా రెడ్డి, ఎస్కె జలీల్ అహ్మద్, కోకొల్లు మధుయాదవ్,తీగల సురేష్, దారా సురేష్,చాపల శ్రీనివాసులు,తిరుమూరు మురళి,అనూక్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గూడూరు ఐసిడిఎస్ అర్బన్ లో అంతా గప్ చుప్



- ఫార్మాలిటీస్ పేరుతో వర్కర్లకు, కార్యకర్తలకు వేధింపులు
- చీర, సారె, స్వీటు, హాట్ అప్పుడప్పుడు నగదు సమర్పించాల్సిందే..?
- కార్యాలయంలో బట్టబయలైన వాస్తవాలు, పరస్పరం ఆరోపణలు
- ఇంటిగుట్టు బయటపడకుండా.. గుట్టు చప్పుడు కాకుండా బదిలీలు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు అర్బన్ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు, కార్యకర్తలకు ఫార్మాలిటీస్ వేధింపులు తప్పలేదు. ఈ విషయం గుట్టు చప్పుడు కాకుండా.. ఇంటిగుట్టు బయటపడకుండా సంవత్సరాల తరబడి సాగుతూనే ఉంది. ఫార్మాలిటీ వ్యవహారంలో తలెత్తిన విభేదాలు కార్యాలయంలో వివాదాలు రేపాయి. కార్యాలయ అధికారికి మరో మహిళా ఉద్యోగికి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. తప్పెందుకు చేసావు అని ప్రశ్నించిన అధికారిని, ఆ తప్పులో మీకు వాటా ఇచ్చాను కదా అని మహిళా ఉద్యోగులతో పాటు ఆమె భర్త కూడా కార్యాలయ అధికారిపై దురుసుగా ప్రవర్తించారట. దీంతో అవినీతి తంతు ఎక్కడ బయటపడుతుందోనని గుట్టు చప్పుడు కాకుండా ఆ మహిళ ఉద్యోగితోపాటు డ్రైవర్ ను కూడా మరో ప్రాంతానికి బదిలీ చేసినట్లు సమాచారం. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్లు ఊపిరి పీల్చుకున్నారు. విజిట్ల సమయంలో అక్కడక్కడ బయటపడ్డ లోపాలను ఆసరాగా చేసుకుని గూడూరు అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయంలో ఉన్న మహిళ ఉద్యోగి వేధింపులు ఎక్కువయ్యాయని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా అందినట్లు సమాచారం. దీంతో ఎక్కడా అసలు విషయం బయటపడకుండా ఉద్యోగులను బదిలీ చేసి జిల్లా స్థాయి అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు.



# శ్రీశైలం మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి స్వామి దేవస్థానం నుండి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి స్వామి దేవస్థానం శ్రీకాళహస్తి స్వామి దేవస్థానం అధికారులు ఓం నమశ్శివాయ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీకాళహస్తి భూమండలానికి నాభి స్థానంగా చెప్పబడుచున్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగాను జౌళిమరియు అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగాను పేరుగాంచిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం శ్రీశైలం నందు అత్యంత వైభవంగా జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గాను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు సిబ్బందితో మరియు వేద పండితులు అర్చకులతో కలిసి శ్రీ శ్రీ భ్రమరాంబ అమ్మవారికి శ్రీ మల్లికార్జున స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఉన్నారు

# వి.పి.ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయుడుపేట నాయకులు



**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నాయుడుపేటకు చెందిన పలువురు ముఖ్య నాయకులు కలిసి మద్దతు తెలియజేశారు. నాయుడుపేట టౌన్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గురువారం వి.పి.ఆర్ ఇంటికి చేరుకున్నారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరించారు. వేమిరెడ్డితో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వి.పి.ఆర్ తమవంతు సంఘీభావం తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు. తామంతా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన కట్టా వెంకటరమణారెడ్డి




**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ లో రాజీనామాల పరంపర కొనసాగుతుంది.మొన్న రఫీ,నిన్న సునీలరెడ్డి లు రాజీనామా లు చేయగా..నేడు కట్టా వెంకటరమణారెడ్డి,ఆయన సతీమణి సురేఖరెడ్డి లు అపార్టీ సభ్యత్వానికి,ట్రేడ్ యూనియన్ పదవికి,రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు.ఈయణతోపాటు మర్లపల్లి సర్పంచ్ దుప్పల మంజులమ్మ కూడా తన పదవికి రాజీనామా చేశారు.తదుపరి కార్యాచరణ తన అనుచరులతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 2 ఫిబ్రవరి 2024

# ప్రత్యేక హోదా సాధించి తీరుతా.. తిరుపతి సభలో షర్మిల

***ప్రత్యేక హోదా ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు కాంగ్రెస్ పార్టీ వల్లనే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన సాధ్యమని భావించి ఆ పార్టీలో చేరా. వైఎస్ కూతురిగా రాష్ట్రానికి ప్రత్యేక హోరీదా సాధించే వరకు పోరాడతానని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తిరుపతిలో శు క్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఇదే తిరుపతి. నుంచి ప్రధాని మోడీ ప్రత్యేక హోరీదా హామీ ఇచ్చి ద చేశారని హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేకపోయారని దుయ్యబట్టారు. టీడీపీ, వైసీపీ కూడా కేంద్రాన్ని ప్రశ్నించే స్థితిలో లేవని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఈ రాష్ట్రానికి మేలు చేయగలదన్నారు.***



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని, పదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ కు హోదా ఇస్తుందని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో ప్రత్యేకహోదా ఇస్తామని హామీ ఇచ్చిన తిరుపతి తారక రామ గ్రౌండ్ లో ఏపీసీసీ ప్రత్యేక హోదా సాధన సభ నిర్వహించింది. ప్రత్యేక హోదా పై డిక్లరేషన్ ప్రకటన చేశారు షర్మిలారెడ్డి. అధికారంలో వచ్చిన వెంటనే హోదాపై రాహుల్ తొలి సంతకం చేస్తామన్నారు. 10 ఏళ్లు ప్రత్యేక హోదా అమలు చేస్తామని.. "ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు అని స్పష్టం చేశారు. హోదా పై మూడు నామాల వానికే మోడీ పంగనామాలు పెట్టాడని విమర్శించారు.

## మోడీ ఒక కేడీ

పంగనామాలు పెట్టిన మోడీ ఒక కేడి అని షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. మోడీ అంటే మోసం. మోసం చేసే వాడే మోడీ అని మండిపడ్డారు. హోదా అడిగితే తల్లిని చంపి బిడ్డను వేరు చేశాడు అంటున్నాడని.. నిజానికి తల్లి లాంటి ఆంధ్రను చంపింది మోడి నేనని మండిపడ్డారు. హోదా ఇవ్వకుండా



రాష్ట్రాన్ని మోడీ చంపాడన్నారు. పోలవరం కట్టకుండా రాష్ట్రాన్ని చంపుతుంది మోడీ నేనని.. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని చంపింది మోడీ నేనని విమర్శఇంచారు. ప్రత్యేక హోదా ఇచ్చే వాళ్ళు కావాలా ? హోదా ను తాకట్టు పెట్టే వాళ్ళు కావాలా ? అని వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. కోమాలో ఉన్న కాంగ్రెస్ లో నేను చేరింది కేవలం విభజన హామీల సాధన కోసమేనని.. హోదాకోసం అరాట పడే వాళ్ళ మధ్య..హోదాను తాకట్టు పెట్టే వారికి మధ్య జరుగుతున్న పోరాటమన్నర్నా. ప్రత్యేక హోదా తో పాటు వైఎస్సార్ సంక్షేమ పాలన ప్రతి గడపకు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.

## ప్రత్యేక హోదా మన హక్కు

తిరుపతిలో ఇదే మైదానం వేదికగా మోడీ హామీ ఇచ్చారని.. ఆంధ్ర ప్రజల అవేదన నాకు తెలుసు అన్నాడని.. అధికారం వచ్చిన వెంటనే 10 ఏళ్లు హోదా ఇస్తా అన్నాడన్నారు. ఆంధ్ర రూపు రూపు రేఖలు మారుస్త అన్నాడు కానీ.. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. న్యూ ఢిల్లీ చిన్నబోయే రాజధాని సహకారం అన్నాడు.. ఆంధ్రలో హర్డ్ వేర్ హబ్ అన్నాడు ..ఇంధన యూనివర్సిటీ అన్నాడు ..ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేక పోయాడని విమర్శించారు. ఢిల్లీలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రత్యేక హోదా మన హక్కు అని స్పష్టం చేసారు. హోదా మన హక్కు,పోలవరం మన హక్కు కడప స్టీల్ మన హక్కు, దుగ్గరాజ పట్నం పోర్ట్ మన హక్కు, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ మన హక్కు అన్నారు.

## రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలి !

హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలం అయ్యారని.. ఒక్క హక్కు మీద కూడా పోరాటం చేయలేదన్నారు. విభజన జరిగి 10 ఏళ్లు దాటింది... ఒక్క హామీ సాధించుకొలేదున్నారు. 15 ఏళ్లు హోదా కావాలని బాబు అడిగారు .. తర్వాత హోదా అడిగితే జైల్లో పెట్టారు.. ఊసరవెల్లి లా రంగులు మార్చారు.. ఈయన రంగులు చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందన్నారు. జగన్ అన్న 25ఎంపీలు కావాలని అడిగారు .. హోదా కోసం దీక్షలు చేశారు ఎంపీలు రాజీనామా చేస్తే హోదా ఎందుకు రాదో చూద్దాం అన్నాడు పులిలా గర్జించి అధికారం రాగానే పిల్లి అయ్యాడన్నారు. మోడీకి వంగి వంగి దండాలు పెడుతున్నాడని మండిప్డారు. ఒక ముఖ్యమంత్రి 3డీ గ్రాఫిక్స్ చూపించారని, ఒక ముఖ్యమంత్రి 3 రాజధానులు అన్నాడు ఈ పాపం బీజేపీది, బాబుది, జగన్ దన్నారు. రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి పోవడానికి వీళ్ళే కారణం విభజన హామీలు కాదు..స్థానిక హామీలు కూడా అమలు కానీ పరిస్థితి ఉందన్నారు.

## ఒక్కహామీని నిలబెట్టుకోలేదు !

ఏపీని హార్డ్ వేర్ హబ్‌గా మారుస్తామని, చమురు రిఫైనరీలు ఇస్తామని మోదీ చెప్పారు. వాటిలో ఒక్కమాటా నిలబెట్టుకోలేదు. పదేళ్లుగా ఏపీ ప్రజలను భాజపా మోసం చేసింది. ప్రత్యేక హోదా వచ్చిన రాష్ట్రాలకు పరిశ్రమలు వస్తాయి.. తద్వారా ఉద్యోగాలు వస్తాయి. మరి ఏపీకి ఏం వచ్చాయి? కనీసం 10 పరిశ్రమలు కూడా రాలేదు. ఉద్యోగాలు దొరక్క యువత పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నారు. యువత లేని రాష్ట్రంగా ఏపీ తయారవుతోంది. మెగా డీఎస్సీ అని దగా చేశారు. జాబ్ క్యాలెండర్ అని జగన్.. యువతను మోసం చేశారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప.. ఎవరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేత లాంటి నిర్ణయాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి" అని షర్మిల పిలుపునిచ్చారు

## ఏపీకి ప్రత్యేకహోదా ఇస్తాం

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని సచిన్ పైలట్ హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏపీకి ఐదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిందని ఆయన గుర్తుచేశారు. నాడు ఐదేళ్లు కాదు పదేళ్లు ఇవ్వాలని సభలో నాటకాలు ఆడిన బీజేపీ నేతలు... అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తలేదన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదముద్ర వేసి ఆర్థికశాఖకు పంపినా మోడీ ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. 2014 ఎన్నికలకు ముందు ఏపీకి పదేళ్లు హోదా ఇస్తామని ఇదే తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధాని మోడీ ప్రమాణం చేశారని సచిన్ పైలట్ గుర్తుచేశారు. మోడీ అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తి చేసుకున్నా ఆయన ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రాన్ని పాలించిన తెలుగుదేశం, వైసీపీ కూడా ఆ దిశగా మోడీపై ఒత్తిడి తీసుకురాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇచ్చి చూస్తే...ప్రత్యేక హోదా సహా విభజన హామీలన్నీ అమలు చేసి చూపుతామన్నారు.

## సంపన్నులకే మోడీ అండ

ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, బడుగు వర్గాలకు అండగా నిలిస్తే.... ప్రధాని మోడీ మాత్రం దేశంలోని సంపన్నులకే కొమ్ముకాస్తున్నారని సచిన్ పైలట్ మండిపడ్డారు. రైతులు, నిరుద్యోగులను బీజేపీ పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధులు ఒక్క రూపాయి కూడా రావడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం కేంద్రం వద్ద సాగిలపడిందన్న సచిన్ పైలట్ ...కనీసం నిధులు అడుక్కోలేని దీనస్థితికి జగన్ దిగజారిపోయారన్నారు. ప్రధాని మోడీ ఎక్కడికి వెళ్తే అక్కడ తన మాటలతో మాయచేస్తున్నారు తప్ప... ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయడం లేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అలా కాదని మాట ఇచ్చిందంటే కట్టుబడి తీరుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ కు, షర్మిలకు కావాలన్నారు. ఈ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయని... త్వరలోనే అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు.

ప్రజాప్రశ్న
శనివారం 2 ఫిబ్రవరి 2024

# ఆర్ ఆర్ ఆర్ కేఫ్ ప్రారంభోత్సవం..



▶▶ తెలుగుదేశం పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ రెడ్డి.

▶▶ మాజీ జెడ్పిటిసి పేరం శెట్టి రామయ్య

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పండ్లూరు వద్ద నాయుడుపేట తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిట్టేటి చెంచయ్య కు చెందిన ఆర్.ఆర్.ఆర్ కెఫ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిలో ముందుకు రావాలని నేను పెట్టిన కేఫ్ కాకుండా యువత వారి వారి సంబంధించినటువంటి వాటిల్లో ముందుకు వెళ్లాలని రాష్ట్రంలో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని సూళ్లూరుపేట నియోజకవర్గంలో నెలవల విజయశ్రీని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

ఈ సందర్భంగా అశోక్ రెడ్డి.రామయ్య.మాట్లాడుతూ కేఫ్ ద్వారా చిట్టేటి చెంచయ్య దినదిన అభివృద్ధి వ్యాపారం సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధ ప్రతాప్ రెడ్డి. టిడిపి సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి. దశమి తెలుగు దినపత్రిక ఎడిటర్ కూరపాటి గురవయ్య. యావాల మస్తాన్. కూచేటి తిరుపాల్రెడ్డి. చిప్పల రమణయ్య. చిట్టేటి రమేష్. పనబాక కళ్యాణ్. సుంకర ధనుష్. కస్తూరయ్య. సుబ్బరాయుడు. రవి. సగుటూరు వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి పేరు ఖరారు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి పేరు ఖరారు. హైదరాబాదులో చంద్రబాబుతో ముగిసిన ఆనం భేటీ గత కొద్ది నెలలుగా సందిగ్ధంలో ఉన్న ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు సిటీ వెంకటగిరి సర్వేపల్లి అంటూ ప్రచారం చివరకు ఆత్మకూరులోనే పోటీ చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు ఆనం గెలుపు కోసం అందరూ సమిష్టిగా కృషి చేస్తారని బాబు హామీఆయన గెలుపుకు సహాయ సహకారాలు అందించాలని వేమిరెడ్డికి సూచించినట్లు తెలిసింది.. దీంతో వెంకటగిరి నుండి కురుగొండ్లకు లైన్ క్లియర్ అయినట్లే

## కోట మండలం చిట్టెడు వద్ద రోడ్డు ప్రమాదం

▶▶ ఆర్టీసీ బస్సునీ ఢీకొన్న ఆటో ముగ్గురికి గాయాలు





**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును చేపల లోడ్ తో వెళ్తున్న ఆటో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. రోడ్డుమీద హఠాత్తుగా వచ్చిన గేదెను తప్పించబోయి ఆటో, ఆర్టీసీ బస్సులు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన కోటి, జానీ, భాషలకు గాయాలయ్యాయి. కోటి పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు చికిత్స పొందుతున్నారు. వారిలో కోటిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తున్నారు.

## స్వంత గూటికి మాజీ ఎమ్మెల్యే వంటేరు...?

**కావలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్రెడ్డి వైసిపిని వీడి తన స్వంత గూడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైసిపి అధిష్టానం ధనవంతులకు, భూకబ్జాదారులకు, మాఫియాలకు చేసే వ్యక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రజాసేవ చేసేవారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పలువురు వైసిపిని వీడి తెదేపా తీర్ధం పుచ్చుకోవడం విశేషం. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్ధం పుచ్చుకోనుండటంతో నెల్లూరు జిల్లాలో నాయకులు ఎమ్మెల్యే స్థాయి నుండి సర్పంచ్ స్థాయి వరకు వైసిపిని వీడి తెదేపాలో చేరేందుకు క్యూకడుతుండటం విశేషం. విపిఆర్ ముఖ్యఅనుచరుడు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు తెదేపా తీర్ధం 2వ తేదీ పుచ్చుకోనున్నట్లు తెలుస్తుంది. వంటేరు తెదేపా తీర్ధం పుచ్చుకుంటే కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో తెదేపా పటిష్టమయ్యే ఆస్కారం ఉంది.

## నూతన ఎంపీడీఓగా కె. రాజశేఖర్ రావు బాధ్యతలు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు మండల నూతన ఎంపీడీఓగా శుక్రవారం కె. రాజశేఖర్ రావు బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎంపీడీవోల అంతర్ జిల్లాల బదిలీల్లో భాగంగా గూడూరు ఎంపీడీవో కె. రామచంద్ర జలదంకి మండలం బదిలీ కాగా జలదంకిలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న కె. రాజశేఖర్ రావు గూడూరు ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో గూడూరు ప్రజలకు శక్తి వంచన లేకుండా తన సేవలు అందచేస్తానని తెలిపారు. నూతన ఎంపీడీవోకు ఏవో ఎం మురళీకృష్ణ, ఎంపీడీవో కు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## కలయా'నిజమా'నిజమే' ఈ కలయిక మద్దతుగా మారుతుందా?

**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** వాకాడు మండలం లో మాజీ ఎమ్మెల్యే గూడూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు మద్దతు పెరుగుతుందా?నాటి రాజకీయ మిత్రులంతా ఒకే గూటికి రాబోతున్నారా? వాకాడు మండలం పూడి రాయి దరువు మాజీ సర్పంచ్ రాజగోపాల్ రాజగోపాల్ రెడ్డి కుమారుడు వివాహం గురువారం రాత్రి సూళ్లూరుపేటలో జరిగింది. ఆ వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, వాకాడు ఏఎంసి మాజీ చైర్మన్, ప్రస్తుత వైకాపా నాయకుడు పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, నాడు వాకాడు మండలం అభివృద్ధిలో కర్త కర్మ, క్రియగా వ్యవహరిస్తూ మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగి, నేడు గూడూరు బిజెపి కన్వీనర్ గా కొనసాగుతున్న పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి,వైకాపా రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రమీల, సీనియర్ రాజకీయ నాయకుడు, ఫైర్ బ్రాండ్ సన్నారెడ్డి శేఖర్ రెడ్డి తదితర వాకాడు మండలం నాయకులంతా ఆ వివాహంలో కలిశారు. వీరంతా నాడు డాక్టర్ పాశింకు రాజకీయ ఆత్మీయులే, ఈ దఫా ఆ ఆత్మీయత చిగురిస్తుందా అన్నట్టుగా ఉంది, వారి ముచ్చట్లు. రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం, మిత్రుత్వం శాశ్వతం కాదు కదా..



## ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ షటిల్ బ్యాట్మెంటుకు పాకాల టీచర్ ఎంపిక




**పాకాల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు రాష్ట్ర జట్టుకు పాకాల మండలం యనమల వారపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న ఏ. సుబ్రహ్మణ్యం అనే టీచర్ ఎన్నికైయ్యారు. రాష్ట్ర జట్టు ఎంపిక విజయవాడలో జరిగాయి రాష్ట్ర జట్టు తరఫున పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ ఈ నెల మూడు నుంచి 9 తేదీ వరకు జరుగు పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బాబ్జి లింగయ్య ఉపాధ్యాయులు మిత్రులు అభినందించారు.

## గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం!


▶▶ ప్రజల ఆశీస్సులతో రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజారంజకపాలన ఖాయం

▶▶ తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీ గెలిపించుకుందాం

▶▶ ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంఅభివృద్ధి అనేది శూన్యమైపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా అన్నారు.రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ మెజార్టీతో గెలిపించుకుంటామని సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని , ఓజిలి మండలని అభివృద్ధి పథంలో నడిపించుకుంటామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్థ, అహంకార వైసిపి పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో చేసిన సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



ప్రగతి కారకులు చంద్రబాబుతో... సేవా తత్పరులు వీపీఆర్ దంపతుల స్నేహం..
ఇక సింహపురి గడ్డకు శుభం.. శుభం... తెలుగుదేశంకు జయం .. జయం..
రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ... నేడు
మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు గారి
సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్న
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి
రాజ్యసభ సభ్యులు
శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి
ఉత్తర భారతదేశంలోని టి.టి.డి. ఆలయాల పర్యవేక్షణ అధ్యక్షులు
శుభాకాంక్షలు
వేదిక: వి. పి .ఆర్ కన్వెన్షన్.కనుపర్తిపాడు.
గొలగమూడి రోడ్డు. నెల్లూరు.
సమయం: ఉదయం 11 గంటలకు.
ఇట్లు
వి పి ఆర్ అభిమానులు